

# అమెరికా సంబంధం

**డా. పులిగిళ్ళ నర్సింగ్‌రావు**

రివ్వుమంటూ గాల్లోకి ఎగిరింది విమానం. ఎగిరిన విమానం కనుమరుగయ్యేవరకూ అకాశంలోకే చూస్తూ నిలబడిపోయాడు విశ్వం. అలా చూడడానికి కారణం ఉంది. ఎగిరిన ఆ విమానంలో తన కూతురు నందనతోపాటు అల్లుడు ఉన్నారు. అమెరికాలో స్థిరపడ్డ హైదరాబాద్ అబ్బాయితో నందనకు ఇటీవలే పెళ్ళి అయింది. పెళ్ళయిన నెలరోజులకే ఇద్దరూ అమెరికా వెళ్ళిపోతున్నారు. విమానం కనుమరుగు కావడంతో ఇద్దరం ఇంటికి బయల్దేరాం కారులో.

ఇంటికని వెళ్తూంటే ఓ పెద్ద హోటల్ ముందు ఆగింది కారు సడెన్‌గా. "ఏమిట్రా ఇక్కడ ఆపావు" అన్నాను నేను. 'టిఫిన్ చేసి వెళదాం ' అన్నాడు వాడు. సరే అన్నాను నేను.

ఎదురెదురు కుర్చీల్లో విశ్వం, నేను.

ఈ రోజు ఎందుకో వాడు ఉషారుగా కన్పిస్తున్నాడు. వాడి మొఖంలో ఏదో ఆనందం. బహుశా కూతురు అమెరికా వెళ్ళిన ప్రభావం కావచ్చు.

రెండు పూరీ ఆర్డర్ వేశాడు వాడు.

"ఈ రోజు నాకు చాలా సంతోషంగా ఉందిరా" అన్నాడు వాడు.

"ఉండదా ఏమిటి, కూతురు అల్లుడితో కలిసి అమెరికా వెళ్లిందిగా" అన్నాను నేను.

"అవునురా. ఎన్నో రోజులుగా ఈ రోజు కోసమే కలలు కన్నానురా. ఇలాంటి సంబంధం కోసం ఎన్ని రోజులుగా ఎదురు చూశానో నాకన్నా ఎక్కువ నీకే తెలుసురా" అన్నాడు విశ్వం.

అనుకున్నది సాధించానన్న తృప్తి వాడి ముఖంలో కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది.

మళ్ళీ వాడే కంటిన్యూ చేశాడు.

"ఈ రోజుతో నా బరువు బాధ్యతలు చాలా తీరాయిరా. పిల్లల్ని కన్నందుకు వారిని అనుకున్నట్లు చదివించాను. చదువులకు తగ్గట్టు అవకాశాలు లభించాయి వారికి. వాళ్ళ స్థానాల్లో వాళ్ళు సెటిలైపోయారు. కూతురు జీవితం కూడా ఎలా ఉండాలో అని కలలు కన్నానో అలాగే సాగిపోయింది. ఇప్పుడు నాకు చాలా సంతోషంగా ఉందిరా. ఈ క్షణమే చచ్చిపోయినా ఆనందంగా చస్తాను," అంటున్న వాడి నోటికి నా చెయ్యి అడ్డుపెట్టాను ఇక ఆపు అన్నట్లుగా. సంతోషం పట్టలేక వాడు ఉద్రేకానికి గురవుతున్నాడు. ఆ ఉద్రేకంలో వాడు వాడు ఏదేదో వాగేస్తున్నాడు. వాడు మాటవరసకు అన్నా నేను భరించలేని మాటలు కొన్ని ఉన్నాయి అందులో. అందుకే వాడి నోటికి చెయ్యి అడ్డుపెట్టాను.

నా బాధను అర్థం చేసుకున్న వాడు 'సారీరా' అన్నాడు.

"ఇట్స్ ఓకే" అన్నాను నేను.

ఇద్దరం మౌనంగా టిఫిన్ మీద పడ్డాం.

వాడు ఇంత ఉషారుగా ఉండటం నేను ఎప్పుడూ చూడలేదు. ఎప్పుడూ ఏదో టెన్షన్‌తో సతమతమయ్యేవాడు. ఇద్దరు పిల్లలకు పెళ్ళిళ్ళు కావడం, వాళ్ళిద్దరూ అమెరికాలో సెటిల్ కావడంతో వాడి టెన్షన్ తగ్గినట్లున్నది. త్వరగా టిఫిన్ ముగించి ఇంటికి బయల్దేరాం.

* * *

నేను పడుకున్నాను అన్నమాటేగాని ఎంత ప్రయత్నించినా నిద్రమాత్రం రావడం లేదు. ఎంత వద్దనుకున్నా విశ్వమే గుర్తొస్తున్నాడు. వాడికి నాకు ఉన్న అనుబంధం చిన్నదేమీ కాదు. దాదాపు

## శ్రీ సాయి! జయ సాయి!!



నీ దయ నా మీద జూపరా
ఓ సాయినాథా ॥నీ॥
షిరిడిపురి నిలయా శ్రీ
సాయినాథా అర్థించితిని
నిన్ను అండగా
నీవుండవయ్యా ॥నీ॥
ఎన్నో జన్మలనెత్తితి ఇక జన్మలెత్తలేను
దారిజూపి దరిజేర్చే దండి దైవము నీవయ్యా॥నీ॥
మానవ అవతారుడవై మహిని మారుతి రూపా
శివరామాంశలతో స్థిరముగా వెలసియున్న
సాయినాథా ॥నీ॥

\- కోట అమ్మణ్ణమ్మ

మా వయస్సు తోటిది. చిన్నప్పటినుండి ఒకే స్కూల్‌లో కలిసి చదువుకున్నాం. కాలేజీలతోసహా. ఒక్క మాటలో చెప్పాలంటే ఒకే మంచం, ఒకే కంచం అన్నట్లుగా. ఉద్యోగాలు కూడా ఇద్దరికీ ఒకేసారి వచ్చాయి. ఇద్దరి పెళ్ళిళ్ళు కూడా నెల తేడాలో ఒకే సంవత్సరంలో జరిగాయి. వాడికి ఓ కొడుకు, ఓ కూతురు. నాకు అంతే. పిల్లల భవిష్యత్తు గురించి ఇద్దరం ఒకేలా ఆలోచించాం. వాడి కొడుకు అమెరికాలో సెటిల్ అయ్యాడు. నా కొడుకు అమెరికాలోనే సెటిల్ అయ్యాడు. తలా నెలకు కొంత పంపిస్తూండడం వలన మావి చాలీచాలని ఉద్యోగాలే అయినా, మా కుటుంబాలు ఏ బాదరాబందీ లేకుండా గడుస్తున్నాయి. యాభై వసంతాల మా స్నేహ జీవితంలో మా అంచనా ఎక్కడైనా తప్పిందా అంటే అది ఒకే ఒక్కచోట. అది మా కూతుళ్ళ విషయంలో. అమెరికాలో సెటిల్ అయిన హైదరాబాద్ అబ్బాయిలకు ఇవ్వాలని మేము కలలు కన్నాం. కానీ ఇక్కడ నా కల నెరవేరలేదు. వాడి కల మాత్రమే నెరవేరింది. నందన ఇటీవలే అమెరికాలో సెటిల్ అయిన హైదరాబాద్ అబ్బాయిని పెళ్ళిచేసుకుని అమెరికా ఫ్లైట్ ఎక్కింది. నా కూతురు రచన మాత్రం ఇందుకు ససేమిరా ఒప్పుకోలేదు. జీవితాంతం పెళ్ళి చేసుకోకుండా అయినా ఉంటానుగాని, ఓ మారుమూల పల్లెకు ఇచ్చినా సంతోషంగా వెళ్తాను కానీ అమెరికా మాత్రం వద్దంటే వద్దు అని కూర్చుంది. తనను ఒప్పించడానికి మేము చేసిన విశ్వప్రయత్నాలు, బూడిదలో పోసిన పన్నీరయ్యాయి. చివరకు హైదరాబాద్‌లోని ఓ డాక్టర్‌ను పెళ్ళి చేసుకుని స్థిరపడింది. దాని ప్రాప్తం అంతే అనుకుని మేము మిన్నకుండిపోయాము. అలా ఆలోచనల మధ్య ఎప్పటికో నిద్రలోకి జారుకున్నాము.

* * *

నెల రోజుల తర్వాత...

ఆఫీస్‌కు రెడీ అవుతుండగా ఫోన్ రింగ్ అయింది. వెళ్ళి రిసీవర్ ఎత్తాను. గుండె ఆగినంతపనైంది. పిడుగులాంటి వార్త. ఎలాంటి వార్త అయితే నేను వినకూడదని అనుకుంటానో అదే వార్త. "విశ్వంకు మేజర్ యాక్సిడెంట్. నిమ్స్‌లో చేర్చాము" త్వరగా రావాలని పిలుపు.

క్షణాలమీద నేను ఆస్పత్రికి చేరుకున్నాను.

వెయిటింగ్ గదిలో విశ్వం భార్య రోదిస్తోంది. కొందరు మిత్రులు ఉన్నారు. నన్ను చూశాక ఆమె రోదన మరింత ఎక్కువైంది. "ఎలా ఉంది," అని అడిగాను.

"తలకి బాగా దెబ్బ తగిలింది. చాలావరకు రక్తం పోయింది. కోమాలో ఉన్నాడు. రెండు రోజులు గడిస్తేకాని ఏమీ చెప్పలేం అంటున్నారు" డాక్టర్లు. మిత్రుడు చెప్పిన సమాచారం ఇది. ఎమర్జెన్సీ వార్డులో ఉన్న విశ్వాన్ని గాజు అద్దంలోంచి చూశాను. తలకి కట్టుకట్టారు. ఆక్సిజన్ పెట్టారు. బ్రతికి ఉన్నా కోమాలో వుంది వాడి పరిస్థితి. చూడలేకపోయాను. దుఃఖం పొంగుకొచ్చింది. నాలో నేనే దిగమింగుకోవడం తప్ప ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితి.

రెండు రోజుల తరువాత వాడికి పూర్తిగా స్పృహ రాలేదు కాని కలవరించడం మొదలు పెట్టాడు పిల్లలు పిల్లలు అంటూ. మాలో చిన్న ఆశ మొదలైంది వాడు కోలుకుంటాడని. పిల్లల్ని తొందరగా పిలిపించండని డాక్టర్ అంటున్నాడు. నాకు పిచ్చెక్కినట్లు అయింది. ఏం చేయాలి నేను ఇప్పుడు? వాళ్ళున్నది ఏమైనా అనకాపల్లా ఆఘమేఘాల మీద రప్పించడానికి. అమెరికా లోనయ్యె. నాకు ఏటూ పాలుపోవడం లేదు.

అలా సందిగ్ధంలో ఉండగానే రెండు రోజులు గడిచిపోయాయి. ఆ రెండు రోజుల్లోనూ అదే కలవరింత. పిల్లల గురించే. వాడికి స్పృహ వస్తుందేమోనని పెట్టుకున్న ఆశలు అలానే ఉన్నాయి. ఒక్కసారిగా నాకు గతం గుర్తొచ్చింది.

వాడు ఆ రోజు హోటల్‌లో ఏమన్నాడు..

ఈ క్షణమే చచ్చిపోయినా ఆనందంగా



చస్తానన్నాడు. కానీ ఇప్పుడు పిల్లలు పిల్లలు అంటున్నాడు. మాట వరసకు అన్నాడు కానీ కడుపు తీపి ఎక్కడికి పోతుంది.


హాస్పిటల్లో చేరిన ఐదో రోజు వాడు మమ్మల్ని వదిలేసి పోయాడు. తిరిగి రాని లోకాలకు వెళ్ళిపోయాడు.

వాడ్ని ఇంటికి చేర్చడంతో పాటు, అన్నీ నేనే దగ్గర ఉండి చూసుకోవాల్సి వచ్చింది.

నందనకు ఫోన్ చేశాను. అల్లుడు రిసీవ్ చేసుకున్నాడు. విషయం తెలుసుకుని బాధపడ్డాడు. "మేం వచ్చి నెల మాత్రమే అయ్యింది. మళ్ళీ రావడం ఎలా కుదురుతుంది, మీరే అన్నీ చూసుకోండి," అంటూ తన నిర్ణయాన్ని చెప్పాడు. నందన ఈ విషయం వింటే తట్టుకోలేదని మళ్ళీ ఇండియాకి వచ్చేవరకూ ఈ విషయం తనతో చెప్పన"ని చెప్పాడు.

విశ్వం కొడుకు ప్రకాశ్‌కి ఫోన్ చేశాను. వాడు ఫోన్‌లోనే ఏడ్చేశాడు. "ఇప్పటికిప్పుడు రావడం కుదరదు. డబ్బు పంపిస్తాను మీరే అన్నీ దగ్గరుండి జరిపించండి," అంటూ తన నిస్సహాయ స్థితి తెలియజేశాడు. నా కాళ్ళ కింద భూమి కదిలినట్లయింది.

* * *



## దేనికదే మరి!

పెళ్ళయిన తరువాత సిమ్రాన్ సినిమాలకి టాటా చెబుతుందేమోనని భావించిన బాధపడిన ఆమె అభిమానులకో శుభవార్త! పెళ్ళయినా తను హీరోయిన్‌గా నటిస్తానని చెప్పిందట! 'పెళ్ళయితే ఏం? నేను నేనులా కాకుండా ఏమైనా మారిపోయానా? దేనికదే! ఇంకా నటిస్తా'నని చెప్పిందట సిమ్రాన్! దీనికి తోడు త్వరలో సిమ్రాన్ హిందీలో ఓ ఆల్బమ్ కూడా నిర్మించనున్నట్లు ఆమె సిబ్బంది చెబుతున్నారు.


కలల రూపాల్ని చూడ కుండానే వెళ్ళి పోయాడు. మళ్ళీ కనిపించని నాన్నని వాళ్ళు చూడలేక పోయారు. తమని కనీ, పెంచి తమ జీవితాల్ని అత్యున్నత స్థాయిలో నిలబెట్టిన నాన్నని చివరి క్షణంలో చూడలేకపోయారు వాళ్ళు.

దీనికంతటికీ కారణం ఎవరు?

డబ్బే కదా?

ఇక్కడ సంపాదించలేమా? దానికోసం దేశమే విడిచిపోవాలా?

నెలకు లక్ష రూపా యలు సంపాదించే ప్రకాశ్ ఆ లక్షలతో నాన్నని కొనగలడా? పోని నాన్నని మళ్ళీ చూడ గలడా? తనవారిని కూడా చూడలేని తనకు ఎందుకు ఆ డబ్బంతా? కన్న తండ్రికి కొరివి పెట్టలేని బ్రతుకు ఎందుకు? తండ్రి అంటే ఎవరు? దేవుడు అంటాం. కన్నప్పటి నుంచి ఓ పొజిషన్‌లో సెటిల్ అయ్యేదాకా నాన్న ఎన్ని అవస్థలు పడతాడు. తిండి కోసం, బట్టకోసం, పరీక్ష ఫీజుల కోసం, కాలేజీ డొనేషన్ల కోసం నాన్న ఎన్ని తిప్పలు పడతాడు. అలాంటి నాన్న రుణం తీర్చుకునే ఒకే ఒక అవకాశం కొరివి పెట్టడం. అది



విశ్వం పోయి నెల గడిచింది.

ఫార్మాలిటీస్ అన్నీ పూర్తయ్యాయి.

నాకే మనసు మనసులో లేదు. వాడి మరణంకన్నా, వాడి మరణం తర్వాత పరిణామాలే నన్ను ఎక్కువగా కలిచివేశాయి. డబ్బు పిచ్చిలో పడి ఏం కోల్పోతున్నామో మొదటిసారి తెలిసొచ్చింది.

అందరూ ఉన్నా విశ్వం అనాథ అయ్యాడు. ఎందుకు? డబ్బే వీరిపట్ల శాపమైంది? తొలిసారి అనుమానమొచ్చింది నాకు.

వాడికి పిల్లలంటే ఎంత ప్రేమ, పిల్లలకు వాడంటే ఎంత ఇష్టం. కానీ ఆఖరి క్షణాల్లో వాడు పిల్లల్ని చూడలేకపోయాడు. ఇరవయ్యేళ్ళ తన

వాళ్ళు అంత దూరాన ఉన్నారు కనుకే దైవంతో సమానమైన నాన్నని కడసారి చూడలేక పోయారు.

వాళ్ళు అంతదూరం వెళ్ళింది డబ్బు కోసమే కదూ?

విశ్వం ఖాతాలో యాభై లక్షలున్నాయి. ఎందుకు? వాటిని విశ్వం పట్టుకెళ్ళలేదే. తనతో రాని డబ్బుకోసం ఎందుకింత యావ.

బ్రతకడానికి డబ్బు అవసరం అనుకుంటే ఆ డబ్బు

## ప్రీతికి పెరిగిన డిమాండ్

ప్రీతిజింతాకి విపరీతమైన డిమాండ్ ఏర్పడిందట! మాఫియాకు వ్యతిరేకంగా ఆమె సాక్ష్యమివ్వడంతో ఆమె దరికి చేరడానికి చాలామంది భయపడ్డారు. ముందు ఒప్పందం కుదుర్చుకున్న సినిమాలు సైతం క్యాన్సిల్ చేసుకున్నారు. కానీ గత సంవత్సరం 'కోయి మిల్ గయా', 'కల్ హో నా హో' రెండు సినిమాలూ అపూర్వ విజయం సాధించడంతో బాలీవుడ్ నిర్మాతలు ఆమె కాల్షీట్ల కోసం పడిగాపులు కాస్తున్నారు. గతంలో తననవమానించిన వారిని మాత్రం ఉద్దేశపూర్వకంగానే తన చుట్టూ తిప్పుకుంటుందని బోగట్టా!

చేయలేకపోయాడు తను.

కొడుకు ఉండి కూడా తమ్ముడి కొడుకుతో తల కొరివి పెట్టించుకోవాల్సి వచ్చింది విశ్వానికి. వాడు చచ్చాడు కనుక సరిపోయింది. బ్రతికి ఉంటే ఊహల్లో కూడా భరించేవాడు కాదు.

దీనికంతటికీ కారణం ఏమిటి?

డబ్బే కదా?

భవిష్యత్తు కోసమే డబ్బు సంపాదిస్తున్నాం అనుకుంటుంది నేటి యువత. కొడుకు అమెరికాలో ఉన్నాడు. కూతురుని అమెరికాలో ఉన్న అబ్బాయికి ఇచ్చామని అని చెప్పుకోవడం ఓ స్టేటస్‌గా ఫీలవుతున్నారు నేటి తండ్రులు. కానీ ఆ దిశలో ఏం కోల్పోతున్నామో తెలుసుకోలేక పోతున్నారు. సడన్‌గా తనకు ఏదైనా జరిగితే తన కొడుకు రాగలడా? తన కూతురు రాగలదా? రాలేరు. వాళ్ళు లేకుండానే అన్నీ జరిగిపోతాయి. ఏన్నో ఏళ్ళుగా ముడిపడి ఉన్న ఈ ఋణాను బంధంలో కడచూపులో ఒకరినొకరు దగ్గర లేకుంటే ఎందుకీ జీవితాలు? ఇది ప్రతి ఒక్కరూ గ్రహించాల్సిన సమస్య.

అప్పుడు గుర్తొచ్చింది నాకు నా కూతురు.

అది ఎంత తెలివైన నిర్ణయం తీసుకుంది. అది అమెరికా సంబంధం వద్దు నాన్నా అంటే మేమంతా దాన్ని ఓ తెలివితక్కువదానిలా చూశాము. కానీ నాకు ఇప్పుడు బోధపడుతోంది ఎవరు తెలివిగా ఆలోచించారు, ఎవరు తెలివితక్కువగా ఆలోచించారు అన్న విషయం.

నా గారాలపట్టిని ఎప్పుడు చూడాలనిపిస్తే అప్పుడే వెళ్ళి చూడగలను. ఇప్పటికిప్పుడు నన్ను చూడాలని నా గారాలపట్టికి అనిపించినా వచ్చి చూడగలదు. అంతకన్నా ఏం కావాలి నాకు.

అప్పుడు ఆలోచన తట్టింది నాకు ఏవరో వెన్ను తట్టినట్టు.

నా కొడుకు ఉన్నది అమెరికాలోనే. రేపు నాకేదైనా జరిగితే నాగతి ఇంతేనా? ఆ ఆలోచనే భరించలేకపోతున్నాను నేను. అలా ఎప్పటికీ జరగకూడదు. అప్పుడు నేను తీసుకున్న నిర్ణయం ఒక్కటే. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా వాణ్ణి ఇండియాకు రప్పించి, ఆ దిశగా ఏర్పాట్లు ఇప్పుడే ప్రారంభించాలి. ఆ నిర్ణయం అనుకున్నాకే నా మనస్సు కొంత కుదుటపడింది.

* * *

(ఇది ఒక విశ్వం కథ కాదు. ఒక ప్రకాశ్ కథ కాదు. డబ్బు యావలో పడి ప్రేమానురాగాల్ని, మమతానుబంధాల్ని మంటల్లో కలిపేస్తూ, నైతిక విలువల్ని సమాధి చేస్తూ డబ్బే సర్వస్వంగా భావిస్తూ, జీవిస్తూ విదేశాలకు పరుగులు పెడుతున్న ప్రతి యువకుడి కథ, ప్రతి యువకుడి తండ్రి కథ. - రచయిత) *


# ప్రియదత్త

సకుటుంబ సచిత్ర వార పత్రిక

విడి ప్రతి వెల : 7 రూపాయలు

## చందా వివరాలు

సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 350.00

అర్ధ సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 175.00

మూడు నెలల చందా (పోస్టు ద్వారా) రూ. 88.00

# ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాసపత్రిక

విడి ప్రతి వెల : 8 రూపాయలు

## చందా వివరాలు

సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 80.00

అర్ధ సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 40.00

### గమనిక

**సంవత్సర చందాగా రూ. 399/- చెల్లించిన పాఠకులకి ప్రియదత్త సకుటుంబ సచిత్ర వార పత్రికతో పాటు పిల్లల సచిత్ర మాస పత్రిక ఆటవిడుపుని కూడా ఏడాది పాటు పోస్టు ద్వారా మీ ఇంటికి పంపటం జరుగుతుంది. ఈ సదవకాశాన్ని పాఠకులు సద్వినియోగం చేసుకోవలసినదిగా మనవి చేస్తున్నాము.**

**మీ చందా మొత్తాన్ని మనియార్డర్ లేదా డిమాండు డ్రాఫ్టు ద్వారా 'ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్' పేర 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నయ్-600 004 చిరునామాకి పంపగోరుతున్నాము.**

**పంపినవారి పేరు, పూర్తి చిరునామా పిన్‌కోడ్‌తో సహా రాయవలసిందిగా మనవి చేస్తున్నాము. చెన్నయ్‌లో ఉన్నవారు చెక్కు ద్వారా చందా మొత్తాన్ని పంపవచ్చు.**